06ATP27_06ATP27.qxd 31-07-2024 PM 10:46 Page 1



# ఎట్టిపరిస్థితుల్లోనూ నిత్యవసరాల పంపిణీ ఆగిపోకూడదు..!

- ఎఫ్‌పీ షాపు డీలర్ల మార్పుపై వివాదంవున్నచోట పాతవారితో లేదా వీఆర్‌ఓలే పంపిణీ చేయాలి
- ఎంఎల్‌ఎస్ పాయింట్ సందర్శనలో ఆదేశించిన ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డి




వీఆర్‌ఓలకు సూచనలిస్తున్న గుంతకల్లు ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి, చిత్రంలో డీఎస్‌ఓ శోభారాణి, ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, డీఎస్‌ఓ శోభారాణి

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎట్టిపరిస్థితుల్లోనూ నిత్యవసర సరుకుల పంపిణీ ఆగిపోకూడదని అదే జరిగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని వివాదం నడుస్తున్న ఎఫ్‌పీ షాపు డీలర్ స్థానంలో వీఆర్‌ఓలే పంపిణీ చేపట్టాలని గుంతకల్లు ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయనతోపాటు డీఎస్‌ఓ శోభారాణి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వీఆర్‌ఓలకు పలు కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌పీ షాపును మార్పు చేసి కొత్తవారి పేరును ప్రతిపాదించిన చోట ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్తవారితోనే పంపిణీ చేయించాలని అలా కాకుండా ఒక ఎఫ్‌పీ షాపుకు ఒకరికంటే ఎక్కువ మంది పోటీ పడుతున్నచోట వేస్తానంటే పాత డీలర్‌తోనో లేదా వీఆర్‌ఓలే ఈనెల రేషన్‌కార్డు లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. బఫర్, ఇతరత్రా వాటితో సంబంధం లేకుండా ఎంఎల్‌ఎస్ పాయింట్ నుండి ఈ నెలకు సంబంధించి తీసుకున్న నిత్యవసరాలకు మాత్రమే వీఆర్‌ఓలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గురువారం 5.30 గంటల నుంచే ఎండీయూ వాహనాలు నిత్యవసరాల పంపిణీ ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, స్టాకిస్ట్ చంద్రమోహన్‌రావు, ఆర్ఐ రామకృష్ణ, ఎన్నికల విభాగం సీనియర్ సహాయకులు సాయిక్రిష్ణ వంశీ, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

**రేషన్‌కార్డు లబ్దిదారులకు ఈనెల బియ్యం ఒక్కటే పంపిణీ:**

రేషన్ కార్డు లబ్దిదారులకు ఈనెల బియ్యం ఒక్కటే పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరా అధికారి శోభారాణి తెలిపారు. బుధవారం ఆమె ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసి రికార్డులను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో డీఎస్‌ఓ శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో 1,645 ఎఫ్‌పీ షాపులు ఉన్నాయని ప్రతినెలా 90శాతం మంది లబ్దిదారులకు నిత్యవసరాల పంపిణీ జరుగుతోందన్నారు. లబ్దిదారులకు ఈనెల ఉచిత బియ్యం పంపిణీ మాత్రమే ఉంటుందని చక్కెర, కందిపప్పు రాలేదన్నారు. 3, 4 నెలలుగా ఎంఎల్‌ఎస్ పాయింట్లకు చక్కెర రావడంలేదని కందిపప్పు పంపిణీపై ప్రభుత్వం ఇంకనూ నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రతినెల 20 నుండి 30వ తేదీ వరకు ఎంఎల్‌ఎస్ పాయింట్‌ల నుండి ఎఫ్‌పీ షాపులకు నిత్యవసరాల లిఫ్టింగ్ పూర్తి కావాల్సి ఉంటుందన్నారు. అవినీతి, అక్రమాలు జరిగిన ఎఫ్‌పీ షాపులపై కేసులు నమోదుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించిన విషయాన్ని విలేఖరులు ప్రస్తావించగా అక్రమాలు జరిగి ఉంటే స్థానికంగా తహశీల్దార్లు, ఆపై ఆర్డీఓలు విచారణచేసి తదుపరి చర్యలు తీసుకుంటారని డీఎస్‌ఓ వివరించారు.

## నేడు అంతరగంగలో పింఛన్ల పంపిణీలో పాల్గొననున్న మంత్రి పయ్యావుల కేశవ్

- గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్న మంత్రి



**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఉదయం 9 గంటలకు ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం అంతరగంగ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. మంత్రి గ్రామానికి చేరుకొని పింఛన్ల పంపిణీ సిబ్బందితో కలిసి నేరుగా లబ్దిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పింఛన్ మొత్తాలను పంపిణీ చేస్తారని వివరించారు.

## ప్రభుత్వ ఐటీఐకు నూతన భవనాలు మంజూరు చేయండి

- మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరిన ప్రిన్సిపాల్



మంత్రి పయ్యావుల కేశవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు, సహాయ శిక్షణ అధికారి దుర్గాప్రసాద్

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) కు నూతన భవనాలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహా రాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు విన్న వించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రిను కళాశాల సహాయ శిక్షణ అధికారి దుర్గా ప్రసాద్‌తోపాటు మర్యాదపూర్వకంగా కలిసిన ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసి వినతిప త్రం అందజేశారు. దీంతో వినతిని పరిశీలించి సానుకూలంగా స్పందించిన మంత్రి పయ్యావుల కేశవ్ నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

## నేడు పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామి ఆలయంలో బహిరంగ వేలాలు

- ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, జూలూ 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో తలనీలాలు, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు, కలగలపు బియ్యం బేడల విక్రయానికి గురువారం (నేడు) బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాలు, కొబ్బరి చిప్పల సేకరణ హక్కు వేలంలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయల చొప్పున, కలగలపు బియ్యం బేడలను అమ్ముకొను హక్కు వేలంలో పాల్గొనదలచినవారు 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలాలు ఏడాది కాలపరిమితి 13-08-24 నుండి 12-08-25 వరకు కలిగి ఉంటుందన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుల ధరావత్తులను మాత్రమే పాట మొత్తమునకు జమచేసి మిగిలినవారి దరావత్తును వెనక్కు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంలో ఏ గ్రామస్థులవారైనా పాల్గొనవచ్చని, దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు, ఇతర లావాదేవీలు ఉన్నవారు వేలంలో పాల్గొనరాదన్నారు. వేలాలను ఏ కారణం చేతనైనా వాయిదా వేయడానికి, రద్దు చేయడానికి ఆలయ అధికారులకు పూర్తి అధికారం ఉందన్నారు. వేలం ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుడు పాట మొత్తములో సగభాగం చెల్లించి రశీదు పొందవలెనని, మిగిలిన మొత్తాన్ని వేలం పాడిన తేదీ నుండి నెల రోజులలోపు చెల్లించి రశీదు పొందాల్సి ఉంటుందన్నారు. అలా చెల్లించని వారి వేలంను రద్దు పరిచి తిరిగి వేలం వేయడం జరుగుతుందని చెల్లించిన మొత్తాన్ని అపరాదము కింద జమ చేసుకొనబడుతుందన్నారు. వేలంలో హిందూ మతస్తులు మాత్రమే పాల్గొనాలని, వేలములో పాడుకున్న పాటదారుడు మాత్రమే వేలంలో తెలిపిన వాటిని చూసుకోవాలని ఇతరులకు సబ్‌లీజుకు ఇవ్వరాదని ఎవరైనా సబ్ లీజుకు ఇచ్చినట్లు తెలిస్తే సదరు వ్యక్తి పాడిన పాటను రద్దుచేసి తిరిగి వేలం నిర్వహిస్తామని ఈఓ వివరించారు.

## కోటగుడ్డం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షురాలుగా యశోధమ్మ హనుమంతరాయప్ప ఏకగ్రీవం




కోటగుడ్డం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షురాలు యశోదమ్మ హనుమంతరాయప్ప

**పావగడ, జులై 31 ప్రభాతవార్త**

పావగడ తాలూకాలోని కోటగుడ్డం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షురాలుగా యశోధమ్మ హనుమంతరాయప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గ్రేడ్-2 తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఇంతకు మునుపున్న అధ్యక్షులు నాగమణి తన పదవికి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న అధ్యక్ష స్థానానికి బుధవారం ఎన్నికలు జరిగాయి. గ్రామ పంచాయితీలో మొత్తం 17 మంది మెంబర్లు ఉండగా అందులో 11 మంది జెడిఎస్ పార్టీకి చెందిన వారు కాగా, 5 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు. ఒక్కరు భారతీయ జనతా పార్టీకి చెందినవారున్నారు. బుదవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షస్థానానికి జెడిఎస్ పార్టీకి చెందిన యశోధమ్మ హనుమంతరాయప్ప ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జెడిఎస్ నాయకులు కోటగుడ్డం అంజప్ప, నారాయణప్ప, నరసింహయ్య, కెఎన్ నరసింహయ్య, శైలాపుర ఉద్దన్న, రంగనాథ్, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మహాశక్తి 12వ వార్షిక మహాసభ..

**చెన్నేకొత్తపల్లి, జులై 31 ప్రభాతవార్త**




మహాశక్తి 12వ వార్షిక మహా సభలోని దృశ్యం

టింబక్టు కలెక్టివ్ సంస్థ సహకారంతో ఏర్పాటైన మహాశక్తి సమాఖ్య సమస్య 12వ వార్షికోత్సవ మహాసభలు బుధవారం సొసైటీ కార్యాలయం ఆవరణంలో సుజాత అధ్యక్షతన సీఈఓ రమీజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టింబర్ టు కలెక్టివ్ వ్యవస్థాపకురాలు మేరీ వటమట్టం, చైర్‌పర్సన్, సికె గంగూలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభ్యుల కో-ఆపరేటివ్‌తో 9 మండలాల్లో 333 గ్రామాలలో 1442 సంఘాలతో 32,946 మంది సభ్యులతో, 56 కోట్ల ఐదు లక్షల 77,576 రికవరీ విలువతో కొనసాగుతుందని ఈ వార్షిక వేదికలో ఆర్థిక లావాదేవీలు పాలకవర్గం మార్పులు చేర్పులు మాట్లాడడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక అలాగే నిర్ణయాధికారంలో ముందుకు వెళ్లడం చాలా మంచి విషయంగా మహిళలకు పిలుపునిచ్చారు. అలాగే, ఈ కార్యక్రమంలో వృత్య, ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో చాలా సంవత్సరాలుగా తమ సేవలు అందించిన కార్యకర్తలకు పాలకవర్గమునకు ఘనంగా సన్మాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వారివారి అనుభవాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సుకన్య, గౌరీ, రవళి,పావని, సొసైటీసభ్యులు పాలకవర్గం సీఈఓలు సిబ్బంది పాల్గొన్నారు.

## 30 ఏళ్లుగా దుర్గంధం వెదజల్లుతున్నా.. పరిష్కారం కాని డ్రైనేజీ వ్యవస్థ

**అగళి, జులై 31 ప్రభాతవార్త**



డ్రైనేజీలో పేరుకుపోయిన మురికి

మండల పరిధిలోని అనుమనపల్లి ఎస్సీ కాలనీలో 30 ఏళ్లుగా డ్రైనేజీ సమస్య ఉంది. ముఖ్యంగా నాయకులు భూతరాజు ఇంటి ముందు వర్షం వస్తే మోకాళ్లలోతు నీళ్లునిలబడతాయి. ఆప్రాంతం దిగువ కు ఉండటం, మురికి కాలువలు ఎగువకు ఉండటం మూలంగా వచ్చిన వర్షపు నీరు, మురికి నీరు అక్కడ నిల్చుండి ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది. మురికి గుంతలో చెత్తా చెదారం వేయడం, మురికి నీరు అక్కడే ఉండటం మూలంగా చుట్టుపక్కల ఇళ్ల వారు అక్కడ ఉండని విధంగా దుర్గంధం వెద జల్లుతోంది. ఆ మురికి కాలువలో దోమలు, ఈగలు అధికమై, జ్వరాల భారిన పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అక్కడ మురికి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు భూతరాజు కోరారు.

## 5న మండల సర్వ సభ్య సమావేశం

**అగళి, జులై 31 ప్రభాతవార్త**

ఆగస్టు 5న మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు అన్నిశాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి పరిష్కారానికి నిర్ణయాలు తీసుకోవాల్సిన వేదిక ఇది.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం మా వంతు సహాయ,సహకారాలు అందిస్తాం

- హెల్త్ స్కీం కొరకు ప్రీమియం చెల్లిస్తాం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి:**

మా రాజకీయ అభివృద్ధికి జర్నలిస్టులు ఎంతో కృషిచేశారని, వారి రుణం తీర్చుకోలేనిదని జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఎపియుడబ్ల్యూజె నేతలు వారిని కలసి తమ సమస్యలు వివరించగా వారు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా అరకొర ఆదాయంతో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం ఆరాటపడే జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఆకస్మాత్తుగా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఎదురైతే తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. అటువంటి తరుణంలో వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం జర్నలిస్టు హెల్త్ స్కీం ద్వారా వారి కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సరే ప్రతి సారి రూ.2 లక్షల వరకు వైద్యసేవలు అందుతాయని, ఇలా ఎన్నిసార్లైనా ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం (ఇహెచ్‌ఎస్) తరహాలో వర్కింగ్ జర్నలిస్టులకు వైద్యసేవలు ఉంటాయని, ఇందుకు ఎలాంటి ఆదాయ పరిమితులు లేవన్నారు. అదే విధంగానిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపి సేవలను పొందవచ్చన్నారు. గతంలో సైతం పలుమార్లు ఈ నియోజకవర్గ జర్నలిస్టులకోసం హెల్త్‌స్కీం ప్రీమియం చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ హెల్త్ స్కీంను వినియోగించుకొని జర్నలిస్టులు వారి కుటుంబసభ్యులు ఆరోగ్యవంతమైన జీవనంగడపాలని వారు ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యనువారి దృష్టికి తెచ్చిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ఎపియుడబ్ల్యూజె నాయకులు, జర్నలిస్టులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంతర్జాతీయ పోటీలకు గుత్తిఆర్‌ఎస్ విద్యార్థులు ఎంపిక

**గుత్తి, జూలై 31 ప్రభాతవార్త**



అంతర్జాతీయ పోటీలకు విద్యార్థులు ఎంపికైన దృశ్యంం

నేపాల్‌లో జరగనున్న అంతర్జాతీయ అండర్-16 క్రికెట్ పోటీలకు గుత్తిఆర్‌ఎస్‌లోని సెయింట్‌మేరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఇరువురు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన విక్టర్, మనోజ్‌లు రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రెజీనా, ప్రిన్సిపాల్ ఏజిలారాశిలు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వానికి ఉపకరిస్తాయని విద్యతో పాటు క్రీడలు ఆవశ్యకమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి రంగనాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ



కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 31 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపల్ పరిధిలో గురువారం జరగనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి లబ్దిదారునికి నేరుగా ఇంటి వద్దనే ఫించన్ మొత్తాన్ని అందచేయడం జరుగుతుందని ఎవరూ ఆందోళనకు గురికావద్దని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాల్లో 4571 మంది లబ్దిదారులకు 2.04 కోట్ల మేరకు సామాజిక ఫించన్లను 12 సచివాలయాల సబ్బంది ద్వారా పంపిణీ చేస్తామన్నారు. 98 శాతం ఫించన్ల పంపిణీ పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

## వైభవంగా మడగినభూతప్పస్వామి ఉత్సవాలు



విశేషపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూలై 31 ప్రభాతవార్త**

మండలంలోని తమ్మడేపల్లి గ్రామ ప్రజలు ఐకమత్యంగా గ్రామ పొలిమేరలో వున్న మడగిన భూతప్పస్వామి దేవాలయంలో బుధవారం వైభవంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మడేపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆషాడమాసం పురస్కరించుకుని భూతప్పస్వామికి తెల్లవారుజామున విశేషపూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల సహకారంతో వనభోజన కార్యక్రమంలో భాగంగా సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేషపూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు సేవ చేసినప్పుడే నిజమైన సంతృప్తి




సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూలై 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మద్దనకుంట విఆర్‌ఒగా విధులు నినర్వహిస్తూ పదవీవిరమణ చేసిన కిష్టప్పకు సన్మాన కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు, సిబ్బంది బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిడిఒభాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిరియప్ప, మండలసర్వేయర్‌పద్మ, సీనియర్‌అసిస్టెంట్ రజతకుమారి, తదితరులతో పాటు స్థానిక నాయకులు, టిడిపి మండల కన్వీనర్ గణేష్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, నాయకులు నాగోనపల్లి మంజునాథ్, మాజీఎంపిపి కృష్ణమూర్తి, నీరపసముద్రం మంజునాథ్, తదితరులుపాల్గొని పదవీవిరమణ పొందిన కృష్ణప్పకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన పదవీకాలంలో ప్రజలకు అందుబాటులో వుండి సేవ చేసినప్పుడే నిజమైన గుర్తింపు వస్తుందని వారు పేర్కొన్నారు. అదేకోవలో విఆర్ఒ క్రిష్టప్ప ప్రజలకు అందుబాటులో వుండి సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, సిబ్బంది, క్రిష్టప్ప కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## మేకల కిష్టప్పకు రిటైర్‌మెంట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



రిటైర్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కుందుర్పి, జులై 31 ప్రభాతవార్త**

విద్యా వ్యవస్థను బ్రష్మత్తి మండలంలో విద్యాభివృద్ధిని వైఎస్‌ఆర్పి పార్టీ విద్యార్థి పరంగా బ్రస్టు పట్టిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. నాడునేడు కార్యక్రమంలో భాగంగా గతంలో ప్రభుత్వం ఎన్ని కోట్లు ఖర్చు చేసిన జగన్‌ప్రభుత్వం మోసం చేసింది. ఉపాధ్యాయులను బోధనకు ఉపయోగించకుండా బోధనేతర పనులకు వినియోగిస్తూ విద్యార్థులకు విద్య పరంగా అన్యాయం చేశారన్నారు. ఇందులో భాగంగానే చంద్రబాబు ప్రభుత్వం కొత్తపాలసీ తీసుకొచ్చి విద్యా వ్యవస్థను ఒకదారిలోకి తీసుకొస్తున్నారన్నారు. అనంతరం మొన్న నీటికుంటలో పడి ఒకరు, అతన్ని కాపాడడానికి వెళ్లి మరొకరు మృతువాత పడిన విషయం తెలిసిందే. కుందుర్పి మండలం ఇన్‌చార్జ్ దేవినేని ధర్మతేజ ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కొద్దిరోజుల క్రితం సీనియర్ జర్నలిస్టు (ఈనాడు) నరసింహమూర్తి భార్య వరలక్ష్మి మరణించినందున వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ మాజీ వైసీపీ రవి నాయకులు తీసుకొచ్చి విద్యార్థులకు విద్యాబోధన, నాయన మన విద్య బోధించడంలో భాగంగానే చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకువచ్చింది.

## చిన్నపీర్ల పండుగ జలది



జలదికి వెళ్తున్న పీర్ల స్వాములు

**బెలుగుప్ప, జులై 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో కొత్త కాలనీలో చిన్న పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం పీర్ల స్వాములను జలదికి వెళ్తున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ట్రస్టు సభ్యులతో చెక్కెర చదివించి మొక్కులు తీర్చుకున్నారు. పీర్ల స్వాములు తిరుగుతూ అగ్నిగుండంలో ప్రవేశించి ఈరోజు జలదికి వెళ్లాయి.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జులై 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి పెద్దన్న, వైస్ ఎంపిపి పుష్పవతి, హెచ్‌ఎం వెంకట ప్రసాద్, మండల విద్యాధికారి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన కొండారెడ్డి దంపతులకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. కొండారెడ్డి సాంఘీక శాస్త్రంలో టీచర్‌గా పని చేస్తున్న 2017 నుంచి 2024 వరకు హై స్కూల్‌లో సేవలు అందించారని తెలిపారు. అతని జ్ఞాపకార్థంగా ఉపాధ్యాయ బృందం బహుమతిని అందించారు. ఆయురారోగ్యాలతో శేషజీవితం గడపాలని రిటైర్డ్ టీచర్ ఈశ్వరప్ప పేర్కొన్నారు. తదనంతరం పదవీ విరమణ పొందిన దంపతులకు వీడ్కోలు పలుకుతూ సమయముంటే ఈ అకాడమిక్ ఇయర్‌కి ఉపాధ్యాయునిగా సేవలు అందించాలని వెంకటాద్రిపల్లి హెచ్‌ఎం బాలాజీ అతనిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బోరుకు ఉన్న కేబుల్ వైర్ చోరీ



మోటార్ వైర్ కత్తిరించుకెళ్లిన దృశ్యం

**బ్రహ్మసముద్రం, జులై 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నంజాపురం గ్రామానికి చెందిన తాగునీటి బోరు మోటారుకు అమర్చిన కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించుకొని వెళ్లిన వైనం చోటు చేసుకుంది. తరచుగా మండలంలో స్టాటర్ బాక్సులు ఎత్తుకెళ్లడం, కేబుల్ వైర్లు డ్రిప్ పరికరాలు దొంగతనం అవుతూనే ఉన్నాయి. కానీ పోలీసులు మాత్రం ఈదొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించలేదు. ఇకనైనా పోలీసులు స్పందించి ఈ చోరీలకు కళ్లెం వేసి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని రైతులు తమ అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆనేకల్ నగరసభ సభ్యుడిని హత్య చేసిన రౌడిపై ఫైరింగ్ జరిపిన పోలీసులు రౌడి అరెస్టు

**ఆనేకల్ (బెంగళూరు నగరజిల్లా ),జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి**

బెంగళూరు నగరజిల్లా ఆనేకల్ పట్టణంలో 24వ తేదీన పట్టపగలు జరిగిన ఆనేకల్ నగరసభ మెంబర్ రవి ని హత్యచేసిన దుండగుల్లో ఒకడు బుధవారం ఆ పట్టణానికి సమీపంలోని మైసూరమ్మదొడ్డి గ్రామంలో ఒక ఇంట్లో తలదాచుకున్నాడని పోలీసులకు కచ్చితమైన సమాచారం అందటంతో పోలీసులు దాడిచేసి రౌడికార్తిక్ అలియాస్‌జెకెను బంధించేందుకు ప్రయత్నించగా రౌడీ పోలీసులనుచూసి పరుగులుతీశాడు.ఇతడిని పట్టుకునేందుకు వెంబడించిన పోలీసులపై దుండగులు వేటకొడవలితో దాడిచేసి సురేష్ అనే పోలీసును గాయపరిచాడు.దీంతో పోలీసు ఇన్‌స్పెక్టర్ తిప్పేస్వామి వెంటనే రివాల్వర్‌తో ఫైరింగ్‌చేసి రౌడికాళ్లపై కాల్పులుజరిపారు.తుపాకిదెబ్బకు కింద పడిపోయినరౌడీను పోలీసులుఅరెస్టుచేసి ఆసుపత్రికితరలించారు.ఈ కేసులో మరో దుండగుడు పరారీలో ఉన్నాడని పోలీసు అధికారులు చెప్పారు.

05ATP31_05ATP31.qxd 31-07-2024 PM 11:09 Page 1



## అంగన్‌వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**- ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఆంజినేయులును అరెస్ట్ చేయాలి**
**- సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన**



**ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి**

**నల్లచెరువు, జూలై 31, ప్రభాతవార్త:**
శ్రీసత్యసాయి జిల్లా ఓడిసి మండలం వీరన్నగారిపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి ఈ నెల 27న ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగింది. ఇందుకు నిరసనగా తెలుపుతూ నల్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఆంజినేయులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని నల్లచెరువు మండల సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తహసిల్దార్ రవికుమార్‌కు వినతీపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల నాగమణిని స్థానిక నాయకులు ఇబ ్బందులకు గురిచేసి అంగన్‌వాడీ ఉద్యోగానికి రాజీనామా చేయాలని ఒత్తిడి తీసుకురావడంతో మనస్థాపానికి గురైన నాగమణి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స చేపట్టారు. ఈ సందర్భంగా నాగమణికి న్యాయం జరిగే విధంగా చూడాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నల్లచెరువు మండల వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయంలో వినతీపత్రం అందజేసి న్యాయంజరిగేలా చూడాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీలు పద్మావతి, షర్మిలా, రజియా, సుజాత, ఫాతిమా, అక్కులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ



**ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేస్తున్న డాక్టర్ మహేశ్వర మారుతీ**

**గాండ్లపెంట, జూలై 31 ప్రభాతవార్త**
జిల్లా వైద్యాధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు వైద్యాధికారి మహేశ్వర మారుతీ గాండ్లపెంట మండలంలోని నమండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను బుధవారం తనిఖీ నిర్వహించారు. వైద్య సేవలు గురించి ఆరాతీశారు. ఆర్ఎంపిలతో డాక్టర్ మాట్లాడుతూ.. తమ దగ్గరకు వైద్యం కోసం వచ్చిన రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, యాంటీబయోటిక్స్ అనవసరంగా ఇవ్వరాదు అని తెలియజేశారు. అయితే కాక పేరుకు ముందు డాక్టర్, మెడికల్ సిబల్ పెట్టుకోకూడదని, క్లినిక్ అని, చిన్న పిల్లలకు ప్రత్యేకంగా చూడబడును అని బోర్డులు వేసుకోకూడదు అని, ప్రథమి చికిత్స కేంద్రం అని మాత్రమే బోర్డు వేసుకోవాలని తెలియజేశారు. వారి అర్హత సర్టిఫికెట్స్‌ను పరిశీలించారు. అంతేకాక ప్రథమ చ ఇకిత్స కేంద్రంకు సీరియస్ కేసులు వస్తే, అత్యవసర సేవలు కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు, ఇతర అర్హత ప్రమాణం కలిగిన ఆసుపత్రులు వెళ్లే విధంగా వారికి సలహా ఇవ్వాలనికోరారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స కేంద్రాలలో, ల్యాబ్ పరీక్షలు అబార్షన్లు, ఐవి ఫ్లూయిడ్స్, కానుపులు లాంటివి చేయకూడదని, వచ్చిరాని వైద్యంతో ఏవైనా అనర్థాలకు కారకులైతే చర్యలు తప్పవని తెలియజేశారు. జిల్లాలోని కొక్కంటి ప్రాంతంలో జరిగిన సంఘటన లాంటివి, తిరిగి పునరావృతం కాకుండా ఉండుట కొరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్ఎస్‌టి ఫిరోజ్‌ఖాన్, విజయ్ హెల్త్ ఎడ్యుకేటర్, ఎంఎల్‌హెచ్‌పి, ఎంపిహెచ్ఎ అండ్ ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరిదేవి ఆలయ కళ్యాణ మండపానికి వంటసామాగ్రి వితరణ



వంటసామాగ్రి అందచేసిన దృశ్యం

**అమడగూరు, జూలై 31 ప్రభాతవార్త**
అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం కళ్యాణ మండపానికి బెంగుళూరులోని సంపత్‌నగర్‌కు చెందిన నారాయణస్వామి, కళావతి దంపతులు 60 కుర్చీలు, మూడు సేమియానాలు, మూడు సైడ్‌వాల్స్, 12 మీల్స్ టేబుళ్లు, 140 ఫ్లోర్ మ్యాట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి తరుచూ వస్తూ వెళుతుంటామని తమ ఇంటి ఇలవేల్పు అయిన శ్రీచౌడేశ్వరిదేవి ఆలయ కళ్యాణమండపానికి తమవంతుగా వీటిని వితరణ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

**అమడగూరు, జూలై 31 ప్రభాతవార్త**



గోపాల్‌రెడ్డి

మండలంలోని జెకెపల్లి పంచాయతీ, కందువారిపల్లి గ్రామంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు జెకెపల్లి పంచాయతీ కందువారిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపడతారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాజీ జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ, వార్డు మెంబర్లు, బూత్ కన్వీనర్లు, డీలర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పలువురికి హెడ్‌కానిస్టేబుల్‌లుగా పదోన్నతి

**అనంతపురం రూరల్, జూలై 31 ప్రభాతవార్త**
అనంతపురం జిల్లాలో పలువురు కానిస్టేబుల్‌లకు హెడ్‌కానిస్టేబుల్‌లుగా ప్రమోషన్లు కల్పిస్తూ జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఉత్తర్వులు జారీ చేశరు. జి.బి.రమేష్ బాబు, ఈ.శ్రీనివాసులు, ఆర్.వెంకటేషులు, డి.షాకీర్ బాష, ఎం.శివకుమార్, అబ్దుల్ కలాం ఆజాద్, బి.కిషోర్‌కుమార్, ఎం.లక్ష్మి నారాయణరెడ్డి, ఎం.భాస్కర్‌నాయక్, పి.హరికుమార్, విజయ్ కుమార్‌రెడ్డి, ఎం.మురుతేష్ బాబు, బి.రామాంజినేయులు, బి.ప్రవీణ్‌కుమార్‌లు హెడ్ కానిస్టేబుల్‌లుగా ప్రమోషన్ పొందారు.

## ఎమ్మెల్యేకు ఫోటో అందచేసిన టిడిపి నాయకులు



ఎమ్మెల్యేకు ఫోటో అందచేస్తున్న టిడిపి నాయకులు

**యల్లనూరు, జూలై 31 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మండల టిడిపి నాయకుడు దొడ్లో సుబ్బరాయుడు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన ఫోటోను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఫించన్ల పంపిణీ - ఎంపిడిఓ

**యాడికి, జూలై 31 ప్రభాతవార్త**



ఎంపిడిఓ సావిత్రి

మండల వ్యాప్తంగా గురువారం నుండి ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు బుధవారం ఎంపిడిఓ సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా వితంతువులు 1633, వికలాంగులు 1430, వృద్ధులు 3549, చేనేత కార్మికులు 917, ఇతరులు 441 మంది మొత్తం మండల వ్యాప్తంగా 7970 మంది ఫించన్‌దారులు వున్నారని వారికి 135 మంది సిబ్బంది ద్వారా ఫించన్లు పంపిణీ చేస్తామన్నారు. ఫించన్‌దారులు 1వతేదీ తప్పకుండా ఇంటి వద్ద వుండి వారి ఫించన్లను తప్పకుండా తీసుకోవాలన్నారు. ఆరోగ్య, తదితర సమస్యలు వల్ల అందుబాటులో లేని వారు 2వతేదీ తప్పకుండా ఫించన్లు తీసుకోవాలని ఎంపిడిఓ పేర్కొన్నారు.

## 2న శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకం

**- శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి శాకాంబరీదేవి అలంకారము**



**శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు**

**తాడిపత్రిఅర్బన్, జూలై 31 ప్రభాతవార్త**
పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరాలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ఈ నెల 2వతేదీ శుక్రవారం అన్నాభిషేకము నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, చంద్రశేఖర్‌శర్మ, మహేష్‌స్వామి, నందుస్వామి, రవిశర్మ, ఆలయ ధర్మకర్తమండలి వారు తెలిపారు. ఆషాడమాసం బహుళ త్రయోదశి ఆరుద్రనక్షత్రం, మాసశివరాత్రిని పురస్కరించుకుని రాష్ట్రం మన గ్రామంలో ఎలాంటి అతివృష్టి, అనావృష్టి లేకుండా పాడిపంటలు, ధనధాన్య సంవృద్ధితో సకల జనులకు అయురారోగ్య ఐశ్వరాలు కలగాలని సంకల్పిస్తూ శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకము, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించ నున్నారు. ఇందులో భాగంగా ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనము, మండపారాధన, మహాన్యాస పారాయణం, అమ్మవారి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకము, స్వామివారికి పంచామృతాభిషేకము, స్వామివారికి అన్నాభిషేకము, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, స్వామివారికి ప్రదోష పూజల, దశవిధ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులు కావాలని వారు తెలియచేశారు.

## 6న బహిరంగ వేలం



**శ్రీ అశ్వర్థనారాయణస్వామి**

**తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), జూలై 31 ప్రభాతవార్త**
పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వర్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి తలనీలాలు, కొబ్బరిచిప్పల ప్రోగుచేసుకునే హక్కు, హోటల్ నిర్వహణ హక్కుకు సంబంధించి ఈ నెల 6వతేదీ మంగళవారం ఉదయం దేవస్థానం ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ 16 నుండి 2025 అక్టోబర్ 15వతేదీ వరకు (విడిదినాలు, మాఘమాసం మినహాయించి) తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు కొరకు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అలాగే ఈ నెల 10 నుండి 2025 ఆగస్టు 9వతేదీ వరకు కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకునే హక్కు కొరకు 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అదేవిధంగా హోటల్ నిర్వహణకు సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుండి 2025 ఆగస్టు 31వతేదీ వరకు (విడిదినాలు, మాఘమాసం మినహాయించి) 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.

## ఎడతెగని పెన్నా పంచాయతీ



**వేతనాలు మంజూరు చేయాలని ధర్నా చేస్తున్న కార్మికులు**

**యాడికి, జూలై 31 ప్రభాతవార్త**
మండలంలోని బోయరెడ్డిపల్లి వద్ద వున్న పెన్నా సిమెంట్ కర్మాగారంలోని కార్మికుల వేతనాల సమస్య తెగని సమస్యగా తయారైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గత మూడు మాసాల నుండి యాజమాన్యం కార్మికుల వేతనాలు, బోనస్ ఇవ్వడం లేదని కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. పెన్నా సిమెంట్ కర్మాగారాన్ని ఆదాని గ్రూప్ సంస్థ కైవశం చేసుకోవడం, తద్వారా యాజమాన్యం మారడంతో తమ సమస్యలు ఎవరికి తెలుపుకోవాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొందని కార్మికులు పేర్కొంటున్నారు. కార్మికులు దాదాపు 450 మంది వున్నారని, యాజమాన్యం తరుచూ వేతనాలు మంజూరు చేయకపోవడం, కార్మికులు ధర్నా చేపట్టడం రివాజుగా మారిందంటూ స్థానికులు చర్చించుకోవడం గమనార్హం.

## ఉపాధి కూలీలకు పనులు కల్పించండి



క్షేత్రసహాయకులతో సమావేశమైన ఎంపిడిఓ సావిత్రి

**యాడికి, జూలై 31 ప్రభాతవార్త**
మండల వ్యాప్తంగా వున్న ఉపాధి కూలీలకు క్షేత్రసహాయకులు పనులు కల్పించాలని ఎంపిడిఓ సావిత్రి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్రసహాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా కూలీల సమస్యలు తెలుసుకుని వారికి పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి

**- జిల్లాస్థాయి అధికారులతో జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ముందస్తు సభ**




అధికారుల సభలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**బళ్లారి, జూలై31, ప్రభాతవార్త;**
ఆగస్టు 15న జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జిల్లా యంత్రాంగంచే అర్థవంతంగా జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. నూతన జిల్లా పాలనాభవనం సభా భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ఆచరణకు సంబందించి ముందస్తు సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నగరంలోని విమ్స్ ఆస్పత్రి క్రీడా మైదానంలో ఉదయం 9 గంటలకు జిల్లా యంత్రాంగంచే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి వివిధ సమితిలచే నియామకమైన అధికారులు



జిల్లా అధికారుల సభలో పాల్గొన్న అధికారులు

అవసరమైన ఏర్పాట్లు చూడాలన్నారు. ఆగస్టు 15న ఉదయం 8;30 గంటలకు హెచ్‌ఆర్ గవియప్ప సర్కిల్ (మోతీ సర్కిల్)లో ఉన్న జాతీయ పతాకం స్థూపం వద్ద మొదట ధ్వజారోహణ జరుగుతుంది. అనంతరం 8;45 గంటలకు విమ్స్ ఆస్పత్రి ప్రవేశ ద్వారం వద్ద గల మహాత్మాగాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించిన అనంతరం ఉదయం 9 గంటలకు విమ్స్ క్రీడా మైదానంలో సార్వజనిక జాతీయ పతాకావిష్కరణ జరుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కృష్ణా బైరేగౌడ జాతీయ పతాకం ఆవిష్కరిస్తారని చెప్పారు. ఈ నేపథ్యంలో సంప్రదాయం ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించాలని ప్రముఖులైన అతిథులను ఆహ్వానించాలని, వేదిక సిద్ధం చేయడంతో పాటు ప్రముఖులకు ఆసనాల వ్యవస్థ వేయాలని, పోలీసులు, ఆయా పాఠశాలల విద్యార్థుల బృందాలతో సైనిక కవాతు ప్రదర్శన అత్యుత్తమంగా జరిగేలా ముందస్తు శిక్షణకు సిద్ధం చేయాలని చెప్పారు. సార్వజనికులు, విద్యార్థులు ప్రత్యేకంగా కూర్చొని స్వాతంత్ర్య వేడుకలు తిలకించేందుకు వీలుగా షామియానాలు, ఆసనాల వ్యవస్థ అందుబాటులో వైద్యులతో కూడిన అత్యవసర చికిత్స కల్పించే అంబులెన్స్ సదుపాయం, అగ్నిమాపక వాహనం వ్యవస్థ చూడాలని చెప్పారు. క్రీడా మైదానంలో తాగునీరు వ్యవస్థ, స్వచ్ఛత ఉండేలా చూడాలన్నారు. విమ్స్ స్టేడియంతో పాటు నగరంలోని ప్రముఖ కూడళ్లలో విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేయాలని, ఈ నేపథ్యంలో మహానగరపాలికె కమిషనర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే సందర్భంలో భారీగా జనం హాజరయ్యే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా తగురీతిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కన్నడ-సంస్కృతిశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, ఏడీసీ మహ్మద్‌జుబేరా, ఏఎస్పీ రవికుమార్, కన్నడ-సంస్కృతిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.నాగరాజు, జిల్లాస్థాయి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 2వేల మందికి అన్నదానం

**అమడగూరు, జూలై 31 ప్రభాతవార్త**
అమడగూరు మండల కేంద్రలంలోని శ్రీచౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన కొరటాల శేషాద్రిరెడ్డి, వనజారెడ్డి దంపతులు దాదాపు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని జెకెపల్లి గ్రామంలో నూతనంగా వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో కూడా మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని దీంతో గ్రామస్తులకు ఉపయోగంగా మారిందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. అమ్మవారి సేవకు మా కుటుంబసభ్యులు ఎప్పుడూ ముందుటారని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గువ్వలపల్లి మలక శివారెడ్డి, మలక రాజారెడ్డి, మలక సురేంద్రరెడ్డి కుటుంబసభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## లోకాయుక్త వలలో బెంగళూరు దక్షిణ తాలూకా తహశీల్దార్

**-2లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**బెంగళూరు,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి**
లోకాయుక్త పోలీసులు బుధవారం మధ్యాహ్నం బెంగళూరులో దాడులు జరిపి ఒక తహశీల్దార్‌ను మరో మహిళా అధికారిని అరెస్టు చేసి 2లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. లోకాయుక్త పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరు దక్షిణతాలూకా స్పెషల్ తహశీల్దార్ నాగరాజు ఒక వ్యక్తి పొలం దాఖలాలను సరిచేసేందుకు రెండున్నర లక్షల రూపాయల లంచం డిమాండ్‌చేసి తన కార్యాలయంలో 2లక్షల రూపాయలను పుచ్చుకుం టుండగా లోకాయుక్త అధికారులు దాడిచేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈయనకు సహకరించిన ఎఫ్‌డిఏ మహిళా అధికారి శిల్పా ను అదుపులోనికి తీసుకున్నారు.

## కర్ణాటకలో 5 మంది ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు

**బెంగళూరు,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి**
కర్ణాటక సర్కారు బుధవారం 5మంది సీనియర్ ఐఎఎస్ ఒక సీనియర్ ఐపిఎస్ అధికారిని వివిధచోట్లకు బదిలీ చేసింది.బెంగళూరులోని సిఐడి డీజిపిగా ఉన్న పికె.మొహంతిని ప్రభుత్వం ఇవాళ ఇంటర్నల్ సెక్యూరిటి డివిజన్‌కు బదిలీచేసింది.ఆయన సిఐడి డిజీపీగాను కూడా పనిచేస్తారు. సీనియర్ ఐఎస్ అధికారి ఉమా మహదేవన్‌ను రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్‌గా నియమించింది.ఈమె కర్ణాటక కౌశల్య అభివృద్ధిశాఖ అదనపు ముఖ్యకార్యదర్శిగా పనిచేస్తారు.సర్కారు అదనపు ముఖ్య కార్యదర్శి హోదాను ఇచ్చారు.పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ అదనపు ముఖ్యకార్యదర్శిగా అంజుంపర్వేజ్‌ను నియమించింది.రమేష్ డి.ఎస్ ను మైసూరు డివిజన్ రీజినల్ కమిషనర్‌గా నియమించింది.డాక్టర్ అరుంధతీ చంద్రశేఖర్‌ను మైసూరులోని డాక్టర్ అబ్దుల్‌నజీర్‌సాబ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీరాజ్ సంస్థ డెరెక్టర్‌గా నియమించింది.

## పెన్షన్ల పంపిణీ సకాలంలో పూర్తి చేయండి

**- సచివాలయ ఉద్యోగులకు అధికారులు సూచన**

**ధర్మవరం రూరల్, జులై 31 ప్రభాతవార్త**
ప్రభుత్వ ఆదేశానుసారం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సకాలంలో సజావుగా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అబ్దుల్ నబి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో 18,419 మంది పెన్షనర్లకు 21 రకాలుగా 7 కోట్ల 94 లక్షల 63 వేల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు వారు తె లిపారు. అదే విధంగా మండల పరిధజలోని 20 పంచాయితీలు, 14సచివాలయాల ప్రకారం 6,882 మంది పెన్షన్‌దారులకు 21 రకాలులనుగాను 2 కోట్ల 99 లక్షల 98వేల 500 రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోండి



**ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న దృశ్యం**

**ధర్మవరం రూరల్, జులై 31 ప్రభాతవార్త**
ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయిజిల్లా అంబుడ్స్ మెన్ శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు నిమ్మలకుంటలో చింతతోపులు చింత చెట్ల చుట్టూ చేస్తున్న నీటి నిల్వ కందకాల పనిని వారు పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన కూలీలతో మాట్లాడుతూ.. అన్ని కుటుంబాల వారు కచ్చితంగా నూరు రోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకునేలా కృషి చేయాలని తెలిపారు. దినసరి వేతనం 300 రూపాయలు పడేవిధంగా నపిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన బిజెపి నాయకులు



**బాదితులను పరామర్శిస్తున్న బిజెపి నాయకులు**

**ధర్మవరం రూరల్, జులై 31 ప్రభాతవార్త**
ధర్మవరం పట్టణం కేశవనగర్‌కు చెందిన ఓబుళనాయుడు, కరుణాకర్‌లు రెండు రోజుల క్రితం రాఘవంపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని బిజెపి జిల్లాఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, కొండమీద రాయుడు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించానలి డాక్టర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింత మంజునాథ్; జింకా ప్రవీణ్, అనిల్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్య నాణ్యతకు సోపానం..

**- ఆత్మ బిటియం ప్రతిభ**

**చెన్నేకొత్తపల్లి, జులై 31 ప్రభాతవార్త**



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆత్మ బిటియం ప్రతిభ తదితరులు

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యా, నాణ్యతకు సోపానమని, ఆత్మ బిటిఎం ప్రతిభ అన్నారు. బుధవారం మండల పరిధజలోని, మేడాపు రంగ్రామ రైతు పి.రాము, లక్ష్మికాంతమ్మ ప్రకృతి వ్యవసాయ పద్దతులను పాటించి సాగుచేసిన దానిమ్మ, టమోటా, అలాగే ఎర్ర చిక్కుడు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన ముఖ్య సూచనలను, సలహాలు వివరించారు. అదే విధంగా ఘనజీవామృతం తయారు చేసే పద్దతిని ప్రదర్శన ద్వారా రైతులకు తెలియజేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయం పాటించడం వలన పెట్టుబడులు తగ్గి నాణ్యమైన దిగుబడి, అలాగే అధిక నికరాదాయం పొందవచ్చునని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్మదిన శాఖ, ఏడిఏ జె.సనావుల్లా, ఆత్మ బిటిఎం ప్రతిభ, అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



